పెద్దదగడలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కోడ్ ముగియగానే హామీల అమలు

● ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

చిన్నంబావి, మే 10: పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగియగానే ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు పూర్తిచేస్తామని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండలంలోని పెద్దదగడ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉపాధి కూలీలతో హస్తం గుర్తుకు ఓటేసి మల్లు రవిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దదగడ గ్రామం పుట్టిన గడ్డ అని ఈ గడ్డ రుణం తీర్చుకుంటానన్నారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానన్నారు. కార్యక్రమంలో కే ఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ కొత్త కల్యాణ్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు రామచంద్రారెడ్డి, కృష్ణప్రసాద్ యాదవ్, బీచుపల్లియాదవ్, చిదంబరెడ్డి, తేజరెడ్డి, సురేంద్రసింగ్, రంజిత్, శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్, యుగంధర్ ఉన్నారు.

శాంతినగర్‌లో వడ్డేపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ చేరిన కార్యకర్తలతో నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్

అనుమతి లేకుండా ప్రకటనలు ప్రచురించరాదు

● గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, మే 10 : ఎంసీ అనుమతి లేతకుండా ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురించకూడదని జిల్లా ఎన్నికల అధికారి సంతోష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు మీడియా సర్టిఫికెషన్ అండ్ మానిటరింగ్ కమిటీ అనుమ తి లేకుండా పోలింగ్ రోజు, అలాగే పోలింగ్ కు ఒక రోజు ముందు ఈనెల 12,13వ తేదీల్లో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదన్నారు. వివిధ రాజకీయ పక్షాల అభ్యర్థులు ఇతరులు ఎవరైనా ముందస్తుగా ఎంసీఎంసీ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకొని ధ్రువీకరణ పొందాలన్నారు. ఆవేశపూరితమైన, తప్పుదోవ పట్టించే ద్వేషపూరిత ప్రకటనలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వబడదని స్పష్టం చేశారు.

ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి,మే 10 : దేశంలో పార్లమెంట్ ఎన్నికలు పూర్తయ్యేవరకు ఎగ్జిట్ పోల్స్‌పై కేంద్ర ఎన్నికల కమిషన్ నిషేధం విధించినట్లు కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. 4 వవిడుతలో తెలంగాణలో మే 13న పార్లమెంట్ స్థానాలతోపాటు మే17న కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి బైపోల్ నిర్వహిస్తున్నారన్నారు. అలాగే మరో మూడువిడుతల ఎన్నికలు జూన్ 1వతేది సాయంత్రం 6 గంటలకు ముగుస్తుందని, అందువల్ల జూన్ 1 సాయంత్రం 6:30 గంటల వరకు అన్ని మీడియా సంస్థలు, ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా వెలువరించే ఎగ్జిట్ పోల్‌ను నిషేధించినట్లు తెలిపారు.

13వ తేదీ అన్ని సంస్థలకు సెలవు

ఈనెల 13 వతేదీ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ఉన్నందున ప్రభుత్వం అన్ని సంస్థలు, దుకాణాలు, కార్మిక శాఖ సెలవు ప్రకటించిందని జిల్లా కార్మిక సహాయ అధికారి వేణుగోపాల్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సంస్థలు, దుకాణాలు, కర్మాగారాలు, పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ఉంటుందన్నారు. అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు.

విద్యార్థులు లక్ష్యసాధనకు కృషిచేయాలి

● జడ్జి రజిని

విద్యార్థులతో మాట్లాడుతున్న జడ్జి వి.రజిని

వనపర్తి టౌన్, మే 10 : విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్య సాధనకు కృషిచేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి వి.రజిని అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మర్రికుంట వద్ద ఉన్న బా లసదన్, చిట్యాల గ్రామ శివారులోని చేయూత అనాథ ఆశ్రమాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి అందుతున్న వసతులు అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం, తాగునీటి వసతి తదితర అంశాలను ఆమె పరిశీలించారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం గీసి న చిత్రాలను చూసి అభినందించారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సి బ్బంది, తదితరులు ఉన్నారు.

మల్లురవిని గెలిపించాలి

● రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

గోపాల్‌పేట, మే 10 : కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని కోరుతూ రేవల్లి మండలంలోని కేశంపేట, చెన్నారం, చీర్కపల్లి, గొల్లపల్లి, తల్పునూర్, శానాయిపల్లి, నాగపూర్ తదితర గ్రామాల్లో శుక్రవారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఏఐసీసీ స్టేట్ కోఆర్డినేటర్ ఆదిత్యరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రఘు, నాయకులు గణేశ్‌గౌడ్, జానకిరాంరెడ్డి పాల్గొన్నారు.

బీజేపీని గద్దె దించాలి

వడ్డేపల్లి, మే 10 : బీజేపీ ప్రభుత్వం మరలా గెలిస్తే రాజ్యాంగాన్ని రద్దుచేస్తారని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవి సతీమణి రాజా బన్సీదేవీ అన్నారు. శాంతినగర్‌లోని భవానీ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం సాయంత్రం ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో మహిళలతో మహిళా కృతజ్ఞతసభ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మోదీ కేవలం మతరాజకీయాలు చేస్తున్నాడన్నారు. కార్యక్రమంలో నాగశిరోమణి, సులోచనమ్మ, శాంతమ్మ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **BELLURI CHANDRA SHEKAR** S/o **BELLURI DEVAIAH,** H.No.11-11/5/B2, Koilsagar Road, NTR Statue, Devarkadra (V) & (M), Mahabubnagar Dist. - 509204, My old name is **BELURI CHANDRASEKAR** S/o **BELLURI DEVAIAH,** I have changed my name as **BELLURI CHANDRA SHEKAR** S/o **BELLURI DEVAIAH.**

RECRUITMENT

★**Pen, Pencil Company, Educated,** Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253

NT-3277

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

దేవుళ్లపై ఒట్లు.. కేసీఆర్‌పై తిట్లే రేవంత్‌కు తెలుసు

● మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, మే 10 : ఏ జిల్లాకు వెళ్లినా సీఎం రేవంత్‌రెడ్డి అక్కడి దేవుళ్లపై ఒట్టు పెడుతూ.. కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మండలంలోని అమడబాకుల, భూత్కూర్, పామాపురం గ్రామాల్లో శుక్రవారం ఆయన మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తానని, పాలమూరు జిల్లాకు వస్తే కురుమూర్తి స్వామిపై , గద్వాలకు వెళ్తే జోగుళాంబపై , యాదాద్రికి వెళ్తే లక్ష్మీ నర్సింహ్మస్వామిపై, భద్రాచలం వెళ్తే రాములోరిపై ఒట్టు పెట్టడం.. కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నాడన్నారు. ఇలా దేవుళ్లపై కాకుండా మీ కుటుంబసభ్యులపై ఒట్లు పెట్టుకోవాలని సూచించగానే ఒట్లు పెట్టడం మానేశాడన్నారు. ఆరు గ్యారెంటీలతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని, ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయకుండా ప్రజలను మరోసారి మోసం చేసేందుకు చూస్తున్నారని, వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. మోదీ ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని మాటతప్పినందుకు వారికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, ఆకుల శ్రీను, వాసుదేవారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, జగన్, ప్రశాంత్, సురేంద్రాచారి, రాము,అయ్యన్న, సర్వోత్తంరెడ్డి, శ్రీనివాసులు ,చింటూ తదితరులు పాల్గొన్నారు.

ఆల వాహనం తనిఖీ

కొత్తకోట, మే 10 : బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి తరపున శుక్రవారం ప్రచారానికి వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వాహనాన్ని కనిమెట్ట చెక్‌పోస్టు వద్ద పోలీసులు ఆపి తనిఖీ చేశారు. తనిఖీలో ఎలాంటి నగదు లభ్యం కాలేదని పోలీసులు, అధికారులు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

ఉపాధికూలీలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

విద్యావంతుడికి అవకాశమిద్దాం

అలంపూర్‌లో ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ

● మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ

అలంపూర్, మే 10 : పార్లమెంట్ ఎన్నికల్లో విద్యావంతుడు, బడుగు బలహీలవర్గ స్థాయి నుంచి ఉన్నతస్థానానికి ఎదిగిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించుకుందామని మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ అన్నారు. శుక్రవారం పట్టణంలో రెండోవార్డులో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కారుగుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. అమలు కానీ హామీలు ఇచ్చి రోజుకోమాట, పూటకోమాట మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొందపెట్టి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు రాజేశ్, హరిబాబు, రాజు, నరేష్, సురేశ్, చిట్టెమ్మ, పాల్గొన్నారు.

420 హామీలతో కాంగ్రెస్ వంచన

ఖిల్లాఘణపురం, మే 10 : రాష్ట్రంలో 420 హామీలతో 4కోట్ల మంది ప్రజానీకాన్ని మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ ప్రత్యూష దుయ్యబట్టారు. మండలంలోని ముందరితండా, వెనకితండా, అముదంబండతండా, కర్నెతండాల్లో శుక్రవారం పర్యటించి ఉపాధిహామీ పథకం కూలీలను కలుసుకొని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణానాయక్, నందిమల్ల అశోక్, పురేందర్‌రెడ్డి, గోపాల్, అమరేందర్, శివప్రసాద్, శ్వేత ఉన్నారు.

ఆర్ఎస్‌పీని గెలిపించుకుందాం

పెద్దమందడి, మే 10 : బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్ఎస్ మండల నాయకులు అన్నారు. మండలకేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారంనిర్వహించారు.

హామీలను గుర్తు చేసుకొని ఓటేయాలి

అమరచింత, మే 10: ఐదు నెలల పాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇ చ్చిన హామీలను ఎంత మేరకు అమలు చే శారో గుర్తించి ఓటు వేయాలని బీఆర్ఎస్ నాయకులు ప్రజలు కోరారు. శుక్రవారం పట్టణంలో 9, 5 వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్‌పర్సన్ మంగమ్మ, మాజీ జెడ్పీటీసీ రాజేందర్‌సింగ్, కౌన్సిలర్లు లక్ష్మి, లేనిన్ ఉన్నారు.

అధిక మెజార్టీతో గెలిపించాలి

పెబ్బేరు, మే 10 : ఎంపీ అభ్యర్థి ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలని పార్టీ నాయకులు ప్రచారం చేశారు. బీఆర్ఎస్‌కు నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం పెబ్బేరు పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్‌కు మెజార్టీ తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, మే 10 : మండలంలోని ఆ యాగ్రామాల్లో ఎంపీఅభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తరపున శుక్రవారం ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పెద్దవీరన్న, విండో చైర్మన్ తిమ్మారెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మన్న, జయమ్మ నర్సింహులు, యాకోబు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేటే..

వనపర్తి, మే 10 : బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకురాలు నందిమళ్ల శారద శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆర్ఎస్‌పీని భారీమెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జోహెబ్, కృష్ణయ్య, కానాయపల్లి నాగరాజు, మహేశ్, ఇందిరమ్మ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

పాన్‌గల్, మే 10 : ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకటయ్య అన్నారు. మండలకేంద్రంతోపాటు మాధవరావుపల్లి, బుసిరెడ్డిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీఎంపీటీసీ రాంచందర్ యాదవ్ పాల్గొన్నారు.

ఆర్ఎస్‌పీ గెలుపే లక్ష్యం

వీపనగండ్ల, మే 10 : ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా పనిచేస్తున్నామని ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి, కురుమయ్య, నరేందర్, శేఖర్ పాల్గొన్నారు.

చిన్నంబావి మండలంలో

చిన్నంబావి, మే 10 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ వెంకట్రామమ్మలు అన్నారు. మండలంలోని వెలగొండ గ్రామంలో శుక్రవారం ఉపాధి కూలీలను కలిసి మీ అమూల్యమైన ఓటు ప్రశ్నించే గొంతుక ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిన్నారెడ్డి, ఈశ్వరయ్య, శ్రీధర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శరత్‌కుమార్‌రెడ్డి, అల్లెన్న, రాజు, యాదయ్య, కురుమయ్య, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీని వ్యతిరేకించాలి

పాన్‌గల్, మే10: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నదని మాజీ జెడ్పీటీసీ రామ్మూర్తి నాయుడు అన్నారు. మండలంలోని బండపల్లిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ దాని మిత్రపక్షాలను ఈఎన్నికల్లో ఓడించాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆంజనేయులు, యుగంధర్, నరసయ్య, సుగ్రీవుడు, నాగరాజు, పరశురాముడు, గోపాల్ పాల్గొన్నారు.

నమూనా ఈవీఎంతో ప్రచారం

ధరూరు, మే 10 : పార్లమెంట్ ఎన్నికల ప్రచార నేటితో ముగుస్తుండడంతో బీఆర్ఎస్ నాయకులు ప్రచారజోరు పెంచారు. మండలంలో ప్రతిగ్రామంలో నాయకులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, ప్రతిగడపకూ వెళ్తూ నమూనా ఈవీఎంతో ప్రచారం చేస్తూ కారుగుర్తుకు ఓటేయాలని వారు అభ్యర్థించారు. గ్యారెంటీలు ఆరునెలలైనా అడ్రస్‌లేవని ఎద్దేవాచేశారు. మనగళాన్ని పార్లమెంట్‌లో వినిపించడానికి కారుగుర్తుకు ఓటేద్దామన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, రామన్న, దేవరాజు, శివన్న, యే సురత్నం, ఆనందం పాల్గొన్నారు.

ధరూరులో కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్న నాయకులు



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ ప్రత్యూష

అప్రమత్తతతో విధులు నిర్వహించాలి



మాట్లాడుతున్న ఆర్డీవో రాంచందర్

ఉండవెల్లి, మే 10 : పార్లమెంట్ ఎన్నికల్లో సెక్టోరియల్ అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆర్డీవో రాంచందర్ పేర్కొన్నారు. మండలంలోని అలంపూర్ చౌరస్తా మార్కెట్‌యార్డులో అధికారులకు ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గపరిధిలో 31మంది సెక్టోరియల్ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. మే12న ఉదయం 6 గంటలకు అధికారులు హాజరుకావాలని ఆయన ఆదేశించారు. పంపిణీ చేసే కేంద్రాల్లో 31కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు.

స్ట్రాంగ్ రూమ్ పరిశీలన

అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను జనరల్ అబ్జర్వర్ రూచెస్‌జైవన్సీ ఐఏఎస్ శుక్రవారం తాసిల్దార్ మంజులతో కలిసి పరిశీలించారు.

సహకార సంఘాలు బలోపేతం

అయిజ, మే 10 : సహకార సంఘాలు రైతుల రుణాలకే పరిమితం కాకుండా ప్రజలకు సేవలతో కూడిన వ్యాపారాలు చేస్తూ ఆర్థికంగా బలోపేతం కావాలని నాబ్‌కాన్స్ చీఫ్ కన్సల్టెంట్, నాబార్డ్ రిటైర్డ్‌చీఫ్ జీఎం రవీందర్ సూచించారు. సహకార వ్యవస్థ అభివృద్ధి కమిటీ అధ్యయనంలో భాగంగా తెలంగాణలో సంఘాల పనితీరును తెలుసుకోవడంలో భాగంగా శుక్రవారం సింగిల్‌విండో కార్యాలయంలో వ్యాపార అభివృద్ధిని ప రిశీలిం చారు. కార్యక్రమంలో ఏజీఎం బ్రిజే ష్, సీఈవో లక్ష్మయ్య సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితిలో లేరు

కేంద్రమంత్రి మురుగన్

వనపర్తి, మే 10 : 60 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ ప్రజలకు చేసింది ఏమీ లేదని, ఇప్ప డు మళ్లీ దొంగహామీలతో దేశంలో అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తుందని, దానిని ప్రజలు నమ్మేపరిస్థితిలో లేరని కేంద్ర మంత్రి ఎన్.మురుగన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నికల్ కళాశాల ఆవరణలో శుక్రవారం బీజేపీ ఎన్నికల ప్రచారంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాక కోసం ఏర్పాటు చే స్తున్న సభ పనులను జిల్లా నాయకులతో కలి సి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ శనివారం మధ్యాహ్నం ఒంటి గంటకు జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ప్రాం గణంలో నిర్వహించే అమిత్ షా సభకు పెద్దఎత్తున ప్రజలు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డి.నారాయ ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జక్కారఘునందన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, హరిప్రసాద్, రామన్‌గౌడ్, జ్యోతి, పెద్ది రాజు, కుమార్‌స్వామి పాల్గొన్నారు.

ఉరేసుకొని నవవధువు బలవన్మరణం

● భర్త, మరిది వేధింపులే కారణం

కొత్తకోట, మే 10 : పెండ్లి అయిన రెండు నెలలకే భర్త, మరిది వేధింపులు తాళలేక నవ వధువు ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. బాధితుల కథనం ప్రకారం కొత్తకోట మండలం అప్పరాల గ్రామానికి చెందిన సుజాత, తిరుపతయ్య కూతురు గాయత్రి (19)ని వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన బాలకృష్ణకి ఇచ్చి ఈ ఏడాది మార్చి 13న పెండ్లి చేశారు. హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్‌లో బాలకృష్ణ, గాయత్రితో పాటు బాలకృష్ణ సోదరుడు శ్రీకాంత్ ముగ్గురు కలిసి ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. భర్త, మరిది వేధింపుల కారణంగా వారం రోజుల కిందట గాయత్రి పుట్టింటికి వచ్చింది. పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడి నచ్చజెప్పి భర్తతో గాయత్రిని పంపించారు. ఏమైందో ఏమో బుధవారం రాత్రి కర్మన్‌ఘాట్‌లోని ఇంట్లో గాయత్రి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తల్లిదండ్రులకు సమాచారం అందింది. దీంతో హుటాహుటిన తల్లిదండ్రులు, బంధువులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. గాయత్రి మృతికి భర్త, మరిది శ్రీకాంత్ కారణమంటూ కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం పెద్దగూడెం గ్రామంలో గాయత్రి మృత దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

బైక్ అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

ఉండవెల్లి, మే 10 : బైక్ అదుపుతప్పి ఇద్దరికి గాయాలైన ఘటన శుక్రవారం చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాలు కర్నూలు జిల్లాకు షరీఫ్‌నగర్‌కు చెందిన ఆజయ్, సోమేష్ ఇద్దరు వ్యక్తిగత పని నిమిత్తం అలంపూర్ చౌరస్తాకు వచ్చి తిరుగు ప్రయాణంలో ఉత్తర ఫుడ్స్ వద్ద బైక్ అదపుతప్పి కిందపడటంతో ఇద్దరికి కాళు విరగడంతో పాటు తీవ్ర రక్తగాయాలయ్యాయి.క్షతగాత్రులను హైవే అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

విప్లవజ్యోతి బసవేశ్వరుడు

వనపర్తిలో బసవేశ్వరునికి నివాళులర్పిస్తున్న ఉద్యోగ, ప్రజాసంఘాల నేతలు

వనపర్తి టౌన్, మే 10 : విప్లవ జ్యోతి, సంఘ సంస్కర్త విశ్వగురు బసవేశ్వరుడు అని ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాశ్ అ న్నారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో టీజేఏసీ ఆధ్వర్యంలో విశ్వగురు బసవేశ్వరుని జయంతిని శుక్రవారం ఘనంగా ని ర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజాచారి, వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నర్సింహశర్మ, ఉద్యోగ ప్రజా సంఘాల నేతలు గంధం నాగరాజు, పరమేశ్వరాచారి, గంగాధరచారి, లింగాయత్, మల్లికార్జునయ్య, శివప్రసాద్, రమణప్రసాద్, వీరభద్రయ్యశెట్టి , అంబికాదేవి, ఆంజనేయులు పాల్గొన్నారు.

పెబ్బేరులో..

పెబ్బేరు, మే 10 : పట్టణంలో బసవ జయంతి వేడుకలను నిర్వహించారు. స్థానిక వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో సుభాశ్ చౌరస్తాలో బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజశేఖర్, మహేశ్, నాగమల్లయ్య, శివకుమార్ పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

అయిజ, మే 10 : బస్వేశ్వరస్వామి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని భూంపురంలో భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. సాయంత్రం రథోత్సవంతో పురవీధుల్లో ఊరేగారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

● 84 గ్రాముల బంగారు, 80 తులాల వెండి, బైక్, రూ.1.5 లక్షలు స్వాధీనం

● నిందితుడిపై ఇప్పటి వరకు 35 కేసులు నమోదు ● ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

మాట్లాడుతున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, మే 10: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు చోట్ల చోరీలకు పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్పీ గైక్వాడ్